
# కళాకారుని డైరీ




**బి. నాదమునిరాజు**

*ఆదర్శాలకు జీవితాలు అంకితం చేసుకొన్నవారు ధన్యులు. సాఫల్యంతో దీనికి నిమిత్తమేమీ లేదు కాని, వారి జీవితాలు మాత్రం దుఃఖమయంగానే ఉంటాయి. అందుకు రాణా ప్రతాప్ చరిత్ర తార్కాణం.*

**ఉదయంనుంచి** ఆలోచించి, వ్రాసి, మనసేకాదు శరీరంకూడా శ్రమపడిపోయింది. సాయంకాలం కావస్తూన్నది. సాయంకాలమయిందా, మిత్రుల గుంపు వచ్చి పడుతుంది. ఆకుకు పోకకు అందని కబుర్లతో విసిగించేస్తారు మిత్రులు. ప్రపంచంలో అన్ని విషయాలమీదికి పరిభ్రమణం కొనసాగిస్తారు. తద్వారా నా మనసుకు విశ్రాంతి కాదు గదా, మరింత శ్రమ కలుగుతుంది. నాగరకత ప్రసాదించిన మర్యాద అనే పదం ముందు దాసోహమనవలసిన వాణ్ణి కాబట్టి ఎవరినీ త్రోసిరాజనలేను. అన్నీ భరించి తీరవలసిందే! మనస్సు ఎరింత బండబారిపోయినట్లు కాక తప్పదు. అందుకనే ఈ ఆలోచన హృదయంలోకి వచ్చి వ్రాస్తున్న కాగితాలను తీసి ప్రక్కకు పెట్టేశాను. త్వర త్వరగా దుస్తులు ధరించి తరుముబడుతున్నవాడిలా ఊరవతల చెరువుకట్టకేసి నడిచాను. సాయంసమయంలో ఊరవతల చల్లగాలి వీస్తున్నప్పుడు ఏకాంతంగా కూర్చోవటం ఎంత హాయి! శరీరానికేగాదు, మనస్సుకు కూడ అదొక ఉపశాంతిలా నేను భావిస్తాను.

చెరువుగట్టుమీద కూర్చుందామనుకున్న నన్ను ఆ చివర మామిడితోట చేయెత్తి పిలుస్తున్నట్లు అనిపించింది. పెద్ద మామిడితోట. ప్రక్కనే పచ్చగా కళకళలాడే ఆకుతోటలు. మరో వైపు ఏపుగా పెరిగిన వరిపైరు. అది నా దృష్టికి అత్యంత రమణీయమైన స్థలం! త్వరత్వరగా నడిచాను. దిక్కులు చూస్తూ, ప్రకృతిని వీక్షిస్తూ పెద్దగా అడుగులు వేస్తున్నాను. అలా నడుస్తున్న నా కాలి క్రింద ఏదో కాగితం పడి నలిగినట్లు తోచింది. తలవంచి చూశాను. డైరీ లాంటి పుస్తకంలోని కాగితంలా ఉంది. ఇంకా

అశోకా రాయల్ టాల్కం పౌడరు మరియు అశోకా స్నో






"ఏవిటీ! ఇంట్లో
అమృతాంజనం
లేదా?

జ్వరం తగిలినట్టుందే !"

ఏమో ఎప్పుడు అవసరమొస్తుందో ఎప్పుడు అమృతాంజనం దగ్గర వుంచుకోవటం ఉత్తమం. అమృతాంజనం యింట్లో వుందంటే మీరు నిశ్చింతగా వుండవచ్చు.




అమృతాంజన్ లిమిటెడ్
14/15 లజ్ చర్చిరోడ్డు, మద్రాసు-4
బొంబాయి-1, కలకత్తా-1, న్యూఢిల్లీ-1.

IWT-AM 1879

# కళాకారుని డైరి

ముందు అయిదారు కాగితాలు అలాగే పడి ఉన్నాయి. వంగి ఒక కాగితాన్ని చేతికి తీసుకున్నాను. డైరీలోని కాగితమే. సందేహం లేదు. చక్కటి దస్తూరి. సన్నటి అక్షరాలు. నాలో ఉత్సుకత తలెత్తింది. పరాయివారి డైరీనే అని రెండు క్షణాలు సస్తాయించాను. అయినా, ఇక్కడ పరాయి అనే పదమెందుకు? దొంగిలించి చదవడంలేదుగా? నాలో నేనే సరిపెట్టుకున్నాను. మిగిలిన అయిదు కాగితాలను కూడా ఏరాను. దిక్కులు పరికించి చూశాను. చుట్టుప్రక్కల ఎవ్వరూ లేరు. గబ గబా నడిచి తోట చివర గున్నమామిడి చెట్టుక్రింది తిన్నెమీద కూర్చుని, ఆ కాగితాలను తేదీలవారీగా చదువడం ప్రారంభం చేశాను. మొత్తం ఆరు కాగితాలు. మిగిలినవన్నీ గాలికి కొట్టుకొనిపోయి చెరువునీటికి అర్పణ అయి ఉంటాయని ఊహించుకున్నాను.

4—3—60:

నా మనసంతా ఆనందంగా ఉంది. వంద సంవత్సరాల ఆంధ్ర ప్రజా జీవితాన్ని దర్పణంలోలా చూపాలనుకున్న నా ఆశ నెరవేరింది. మొత్తం నవల వ్రాతలో నాలుగు వందల పేజీలు. అచ్చులో అయిదు వందల పేజీలకు మించే ఉంటుంది. రేపే పబ్లిషర్ దగ్గరకు వెళ్ళాలి. పదేళ్లనుంచీ నాలో జరుగుతున్న భావ సంఘర్షణకు ఇదొక రూపు అని నా భావన. నవల ప్రచురితమై వెలువడితే ఎలా ఉంటుందో చూడాలి. నా సాహితీ జీవితంలో ఇదొక మైలురాయి!

శారద గర్భవతి. ఇది మూడో కాన్పు. చాల బలహీనంగా ఉంది. లేడీ డాక్టర్ మంచి ఆహారం, టానిక్కులు వాడితేనేగాని ప్రయోజనం లేదంది. రెండుపూటలా తిండికే కటకట లాడుతున్న సమయంలో ఏంచేయాలో ఏమీ తోచడంలేదు. అయినా రేపు పబ్లిషర్‌ను కలుసుకుంటే....కనీసం ఓ రెండు వందలైనా అడ్వాన్సు ఇవ్వడూ? రెండు వందలు ఒక్కసారిగా చేతిలోకి వస్తే అత్యవసరమైన సమస్యలు కొద్దిగానైనా తీరుతవి. అయిదు రూపాయలు కావాలిప్పుడు. ఎవరిని అడగాలో ఏమో, ఏమీ అర్థం కావటం లేదు.

పోస్టుమన్ రేపు వి. పి. తీసుకోకపోతే వెనక్కు పంపుతానంటున్నాడు. ఈ ప్రాంతాల్లో అలభ్యమైన పుస్తకం అందుబాటులోకి వచ్చి తిరిగి చేయిజారిపోతుందా? అలానే జరిగితే అవమానమెంత?

8—3—60:

మూడు రోజులపాటు రోజూ పబ్లిషర్ చుట్టూ తిరిగాను. ఉదయం వెళ్లితే సాయంకాలమని, సాయంకాలం వెళ్లితే రేపటి ఉదయమేనని త్రిప్పుతూ ఏవేవో కబుర్లు చెప్పి సాగనంపాడు. ఏమైతేనేం, నేటి ఉదయం పెదవి విరుస్తూ, "అబ్బే! మీ నవల బాగానే ఉంది. కానండి, నేటి మార్కెటు అభిరుచులకు అను

గుణంగా లేదు. ప్రచురిస్తే అస్సలుకూడ చేసుకుంటుందా లేదా అని ఆలోచిస్తున్నాను. అదైనా మీరు కాబట్టి—మీమీద గౌరవంతో...'' మాటలు నమిలాడు. నా మీద ఎంతో జాలి తలచినట్లు, ఒలెడన్ని మాటలు చెప్పి ఏలాగైతేనేం యాభై రూపాయలు చేతిలో ఉంచాడు. నా రక్తం ఉడికిపోయింది. పీకలవరకు కోపం ముంచుకు వచ్చింది. కాని, ఏంచేయగలను? వాస్తవికత నా ఎదురుగుండా నిలుచుండి తర్జనితో బెదిరిస్తూ ఉన్నట్లుంది. ఆ డబ్బే చేయి చాచి తీసుకోకపోతే ఆ పూట ఇంటిల్లిపాదీ పస్తుండాలి. వి. పి. కోసం శారద ప్రక్కింటివారితో తీసుకొన్న అయిదు రూపాయలు ఇవ్వకపోతే మానం దక్కదు. 'పేదవాని కోపం పెదవికి చేటనే పాత సామెత మనసులోకి వచ్చింది. అవధులను అధిగమిస్తున్న ఉద్రేకాన్ని అణుచుకుంటూ యాభై రూపాయలు తీసుకుని బయలుదేరాను.

14—3—60 :

ఇంటో బియ్యం నిండుకున్నాయి. అపరాలింక సరేసరి. శారద మూడు రోజులనుంచి చెబుతూనే ఉంది. అయినా ఏం చేయను? వినిపించుకోనట్లు నటించాను. ఆవిడ ఏలా చేస్తూందో, ఏమో పాపం! రెండు పూటలా నాకు భోజనం లభిస్తూనే ఉంది! ఎక్కడివి? ఏలా చేశావ్? అని ప్రశ్నించేందుకు నాకు దమ్ముల్లేవు. అంటే ఆమెకు భయపడి గాదు. నాకు నేనే భయపడి పోతున్నాను. నాలో నేనే కుంచించుకొని పోతున్నాను. నా మనస్సే నాకు అంతశ్శత్రువు అయింది. చిన్ననాటినుంచీ నాకు జీవితమంటే ఎంతో ప్రేమ. కాని, జీవితమనేది ఇలా ఉంటుందని ఏనాడూ కలలోకూడ ఊహించలేదు. కలలో ఊహించని విషయాలు ఇలలో మన కళ్ళెదుటే మామూలుగా జరుగుతూ ఉన్నట్లు సంభవిస్తూ ఉంటే చూస్తూ కూర్చోవటం ఎంత కష్టం!

పిల్లలిద్దరూ భోజనం చేశారు. ముందు గదిలో కూర్చుని సుమతి ఒతకకారునితో కుస్తీ పడుతున్నారు. శారద నాకు అన్నం పెట్టింది. మినప పచ్చడి, మాగాయ ఆకలిగొన్న నా ప్రాణానికి అమృతప్రాయంగా ఉన్నాయి. ఆలోచనలో పడి నేను విస్తరిలో అన్నం ఎప్పుడు తినేశానో! నా విస్తరి ఖాళీకావటం చూచిన శారద గిన్నెలోనుంచి తిరిగి అన్నం తోడేందుకు ప్రయత్నిస్తూ ఉంది. హఠాత్తుగా ఆవైపుచూచాను. గిన్నెలో రెండు పిడికెళ్ళ అన్నంకూడ లేదు. గిన్నెలో పెట్టిన గరిటె గరగరమంటున్నది. గిన్నెలో లేని అన్నం గరిటెలోకి ఎలా వస్తుంది? శారద హిందూ సంప్రదాయంలో పుట్టి పెరిగిన స్త్రీ. భర్త భోజనానంతరమే ఆమె భోజనం. అయితే ఆమెకు భోజనమేది? మేఘావృతమైన ఆకాశంలా నా మనసంతా విషాదంతో నిండిపోయింది. చివ్వున విస్తరి ముందునుంచి లేచాను. "ఏవిటండీ?" ఆమె విస్తుపోయినట్లు అడిగింది. "చాలు—" ఆ రెండు అక్షరాలకంటే ఎక్కువ

# భరత వాక్యం

## ఓలేటి చిరంజీవి శర్మ

నక్కా? తోడేలా?
...............
రెండూ ఒక్క దెబ్బ
కెగురుతాయి!
ఒక్క గొంతుతో—
దేశం
ఎక్కువెట్టె శివధనుస్సు!!
గౌరీ శంకర శృంగం
మూడవకన్ను తెరచునింక
తప్పదు.
'ఢిల్లీ—పాంచాలి
నవహసించు,
క్రూరుడు 'సీనో'
దుశ్శాసన వక్షో
ధారా రుధిరం
తప్పదు
త్రావక—మరి!!!
ఇరువది చేతుల 'రాక్షస
ధరణీశుని' తలలు చిత్రికె
'కైలాసం'
భారత రణభేరికరాసి
ధారాధావళ్యప్రభా
ధగద్ధగితద్యుతి
హైమరాశి
'విశ్వశాంతి'
రుచియించద?
సీనో—???
జగద్ధిత ధర్మావతార మూర్తి
జవహరు ఉపదేశం
చెవికెక్కదు;
పాపం! నీదికాదు—
తప్పు,
రోజులు దగ్గర
వచ్చిన
పరిస్థితులదీ తప్పు!!
విందువు కానిలే గుణపాఠం!
'సీనో' చరిత్ర
శిఖలు
విరచి
మిన్నొరసి
మారుమ్రోగేట్టు
నా దేశం—
త్రికాల సంధ్యల్లో
వినిపిస్తుంది.
ధర్మబలం
మాకున్నది,
సత్య స్వాతంత్ర్య
గుణశీలం-సమైక్యం
మాకున్నది.
శత సహస్రాగ్ని
కీలితజ్వాలా
కేలిత
విషాశుగ
వర్షం—కురిపించే
అణ్వస్త్రాలు-
మాకవే!!
ఒక్కనాటి దినావసాన
విధిసముఖంలో,
సీనో సైంధవ-
కంఠం
కొబ్బరి పెంకై-
గిరగిర
నింగికి-ఎగిరి
నివేదన
కాబోతున్నది.
ఇది శతకోటి
భుజా
రణోత్సాహ శౌర్యం
సహస్రశత
ముఖాల్లో
వినిపించే-
సీనో రాక్షస సమ్రాట్
రణక ధానాటక
భరత వాక్యం. ★

మాటలు నా నోటినుండి వెలువడితే ఆ మాటలే నిజ్జంగా పరిణమించవచ్చునేమో అని భయం కలిగింది నాకు. పెరడులోకి వెళ్ళి వెయ్యి కదు క్కున్నాను. శారద నిశాం వయసాలో కన్నీరు పెట్టుకుంటున్నట్లు మనక వెలుతురులోనే స్పష్టంగా అవుపించింది నాకు. ఏమని ఓదా ర్చను? విస్తరి ముందు కూర్చున్న భర్తకు కడుపునిండా వడ్డించలేని హిందూస్త్రీ మూగ వేదన అది. మాటుమాటాడకుండా బయటకు వెళ్ళిపోయాను. ఆర్థి వీణ, మౌన మృదంగాలు — కవులు ఇలాంటి పదాల్ని ఎందుకు వాడారో నా కర్థమౌతుంది యీ రోజు!

20—3—60:

ఆరుబయట మంచం మంచంమీద వెల్ల కిలా పడుకున్నాను. చల్లగాలి మెల్లగా హాయిగా వీస్తున్నది. వెన్నెల తెల్లగా పిండారబోసినట్లు ప్రపంచమంతటికీ! ధవళకాంతి పంచిపెడుతున్నది. శారద, పిల్లలు వసారాలో పడుకొని గాఢంగా నిద్రిస్తున్నారు. కాని నాకు నిద్ర రావటమేలేదు. తొమ్మిది... పది.... పదకొండు... ఒంటిగంట కూడ ప్రక్కనున్న బ్యాంకులో నుండి వినిపిం చింది. నిద్ర రాని మూలాన చేస్తున్నది. రేగిన తేనెటీగ తుట్ట చుట్టూ యీగల్లా ఆలోచనలు మెదడు చుట్టూ రొదపెడుతున్నాయి.

సామాన్యజనం చాలమంది నాకంటే ఎంతో మేలు! వారికి కష్టాలు, బాధలు ఉండవచ్చు. తాత్కాలికంగా ఆ కష్టం వచ్చినప్పుడో, బాధ ముట్టుకున్నప్పుడో మాత్రమే వారు విలవిల్లాడ తారు. కాని నా విషయమో? బాధలు, బరువు పూవామ్ని గురించిన ఆలోచనలు నా యెదలో తొలుస్తూ ఉంటాయి. అదృష్టం, కర్మ, పురాకృతం అని ఇతరులు సరిపెట్టుకుంటారు. కాని నేనలా చేయలేను. మానసికంగా పెరగటం, ఉన్నితమైన మనస్తత్వం అలవడటం, విశిష్ట మైన ఆలోచనా శక్తిని సంపాదించటం — ఇవన్నీ విలువగా అదృష్టమేనని భావిస్తూ ఉండేవాణ్ణి. కాని రాను రాను అందుకు పూర్తిగా భిన్నమైన అభిప్రాయం హృదయంలో జనించి పెరిగిపోతున్నది. మందలో ఒకటిగా, జన సమూహంలో ఒకడుగా — సామాన్యుడిగా ఉండి ఉంటే ఎంత బాగుండేదో! ఈ ఎడతెగని వేదన హృదయాన్ని పట్టి పల్లార్చేది కాదు.

మా యింట్లో పిల్లాడి పాలలో పంచదార లేకుంటే మరో నిక్షన్న మానవుని గుడిసె లోని పిల్లాడి గంజిలోకి ఉప్పులేంది ఎహించ గలను. కాని నా విశాలదృష్టితో ప్రయోజన మేమిటి? దారిద్ర్యపు ఉరుములకు అదిరి పోతున్నాను నేను, భగవాన్!

26—3—60:

మద్రాసునుంచి 'రా—' అనే మిత్రునిదగ్గరి నుంచి ఉత్తరం వచ్చింది. 'రా' నిజంగా వ్రేళ్ల మీద లెక్కపెట్టతగ్గ ఆప్తుల్లో ఒకడు నాకు. నాకోసం ఎంతో బాధపడతాడు. దిన పత్రికలో సబ్ ఎడిటర్ పని కోసం ఎంతో కృషి చేశాడు. ఎంద రెందరి సిఫారసులతో సంపాదించాడు. తనకోసం కూడ తను అలా కష్టించి కృషి చేయనివాడు నాకోసం ఎంతో శ్రమించాడు. రెండు మూడు రోజుల్లో వెంటనే బయలుదేరి రమ్మనిద్రాశాడు.

దినపత్రికలో సబ్ ఎడిటర్ ఉద్యోగం! టెలిటాకాఫీసులో ఆటెండర్ గిరీ నయం. వారా తెత్తా తెచ్చి ముఖాన కొడతారు. అవన్నీ అనువదించలేక, నవరించలేక ప్రాణం విసిగి పోతుంది. భావస్వాతంత్ర్యమే గాదు భాషా స్వాతం త్ర్యం కూడ వదులుకోవాలి. ఇంతకుముందు ఇలాంటి ఒక పత్రికలోనే మూడు మాసాలు ఉద్యోగం వెలిగించి వదిలివేశాను. తిరిగి ఇప్పుడు అలాంటిదే ఎదురైంది. ఏం చేయాలి? ఆ ఉద్యోగం దొరకడమైనా గగనకుసుమం లభించి నట్లయింది. 'రా' యే లేకపోతే నేను మనసారా వాంఛించినా ఆ ఉద్యోగపు ఛాయకు కూడ పోలేక పోయి ఉండేవాణ్ణి. రోజులింత గడ్డువి. మనవే కాదు, నవ్వాలయాలూ ఎదురు తిరుగుతున్నాయి. అయినా గత్యంతరంలేదు. నెప్పలనే విశ్రయించు



నిరీక్షణ ఫోటో—ఎల్. ఆర్. గ్రోవర్ (రొహతక్)

కున్నాను. లభ్యమైనదానితోనే తృప్తిపడు. ఆశకు అంతెక్కడిది? పాలిటబడిన కర్తవ్యాన్ని నిష్ఠతో ఆరాధించటమే భగవదారాధనం; వేదాంత సూక్ష్మాలకేం? ఎప్పుయినా చెప్పవచ్చు. కడుపు నిండితే నేనుకూడ కొత్తకొత్త సూత్రా లను పేకరువు బెడతాను. రెండు మూడు రోజుల్లో కనీసం పాతిక రూపాయలు కావాలి. ఇంట్లో పదిహేను రూపాయలైనా ఇవ్వకపోతే శారదకు, పిల్లలకు గంజినీళ్ళెట్లా? తిరిగి వారికి నేనెప్పుడు పంపగలనో ఏమో? ఛార్జీలకు నాకు కనీసం పది రూపాయలు కావాలి.

ఏమిటో, అన్నీ సమస్యలే! నిరాశావాదులను చూచి ఎగతాళి చేస్తూ ఉండే నేనే ఒక పెద్ద నిరాశావాదినై పోతున్నాను. ఊహాకల్పితమైన మనఃపరివర్తనం నాలో నాకే కనుపిస్తూ ఉంది, చావ కింది నీళ్ళలా.

31—3—60:

వారం రోజులనుంచి ఎంతో ప్రయత్నిస్తేనే గాని నేటికి ఇరవై రూపాయలు దొరకటం బ్రహ్మాండమైపోయింది. జీవితంలో ఈ అనుభవాల జ్ఞాపకాలు చిరస్థాయిగా ఉంటాయి. అర్థం— అర్థం—మనిషిపైన ఈ ఆర్థిక సమస్యలు ఎంత బలమైన ముద్రలు వేస్తాయో అనుభవంలోకి వచ్చిన తర్వాతగాని అర్థం కాలేదు. భూమి సూర్యుని చుట్టూ తిరగడం లేదు. డబ్బు చుట్టూ తిరుగుతున్నది. అందుకనే డబ్బుగలవారి చుట్టూ ఎంత వ్యక్తిత్వమున్నవారైనా స్వయం ప్రకాశత్వాన్ని కోల్పోయి ఉపగ్రహాలుగా తిరుగు తున్నారు!

నవ్వు వస్తుంది. ఇంత బాధలోనూ నేడు చక్కని ఒక కథను వ్రాశాను. ఆ కథ నా మన స్సుకు దర్పణం లాగుంది. ఇటీవల చాల రోజుల నుంచి నానుంచి అలాంటి కథ వెలువడలేదనే విశ్వాసం నాకుంది. చూద్దాం, పత్రికాధిపతుల, పాఠకుల అభిప్రాయాలు ఎలా ఉంటాయో!

• • •

డైరీలోని ఆరు కాగితాలూ చదవటం అయింది. మనసంతా చేదు విషంగా మారి పోయింది. చల్లని సాయంసమయంలో ప్రశాంతత కోసమని చెరువుగట్టుకు ఒంటిగా వచ్చిన నాకు ప్రశాంతతే దూరమైంది. ఎవరీ రచయిత? తర్వాత ఏమైనాడు? ఎందుకని అతని డైరీ లోని కాగితాలిక్కడ పడి ఉన్నాయి? జవాబుల్లేని ప్రశ్నలను నాలో నేనే ప్రశ్నించుకున్నాను. ఏమైనా అతడు నాలాంటి కళాకారుడు. వృత్తి విలో అని అనలేకున్నా, దేశంలో నేటి కళాకారుల దుస్థితికి ఈ డైరీలోని కాగితాలు ఒక మచ్చు తునక! తోటి రచయితగా నాకొక బాధ్యత ఉందని అనిపించింది. వెంటనే ఇంటికి వచ్చాను. ఆ అజ్ఞాత కళాకారుని డైరీని ఉన్నదున్నట్టు —ఏ మార్పులు, చేర్పులు చేయకుండా—కాగితాల మీద పెట్టి పత్రికకు పంపుకొన్నాను. సారస్వతాభి మానుల, సాహిత్యప్రియుల ఎదల్లో ఏ కొద్దిగా నైనా సంచలనం కలుగుతే అంతే చాలు. నా ఈ ప్రయత్నం జయప్రదమైనట్టే. ★